శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

జిల్లా కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

నెల్లూరు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, మహానేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి సభ్యులు మేరిగ మురళీధర్, మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య , మాజీ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డితో పాటు, పెద్ద ఎత్తున పాలొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ మండల కన్వీనర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నెల్లూరు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త నెల్లూరు వైసిపి నగర నియోజకవర్గ కార్యాలయంలో సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోలాహలంగా సాగాయి. మహిళా నేతలు కేక్ కట్ చేసి.పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. నాయకులు కార్యకర్తలు .అందరూ మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్య క్షతన నెల్లూరు నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుగు లేని శక్తిగా ఎదుగుతుంద న్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఈ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి.చేసుకొనే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఎంతో శ్రమిస్తున్నాయని వారు తెలిపారు.

దళారులు ధాన్యం తక్కువ రేటుకుకొంటే చర్యలు తప్పవు
జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

బుచ్చి మార్చి 12 ప్రభాతవార్త దళారులు ఇష్టాను సారంగా అవకాశాన్ని బట్టి రైతు ల వద్ద తక్కువ రేటుకు ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ హెచ్చరించారు. బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని రేబాల రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మండలంలో తహసిల్దారు, ఎంపిడిఒ అగ్రికల్చర్ అధికారులను టీంగా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సొసైటీ ల ద్వారా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిసిఒ గురప్ప, సబ్ డివిజన్ సహకార అధికారిణి కె.సుభాషిణి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు,ఎంపిడిఒ శ్రీహరి,అగ్రికల్చర్ ఏఒ సురేంద్రరెడ్డి ,వవ్వేరు బ్యాంకు సిఇఒ శ్రీనివాసులు,బుచ్చి రూరల్ బ్యాంకు సిఇఒ సురేష్‌రెడ్డి, రేబాల నాయకులు లఘుంతోటి మస్తానయ్య,రైతులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగించవద్దు
కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 12 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిషేధిత సింగల్ యూస్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వినియోగించవద్దని, ప్రత్యామ్నాయంగా జౌళి, నార, గుడ్డ సంచులను వాడాలని కమిషనర్ సూర్యతేజ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 50 వ డివిజన్ పినాకిని పార్క్, రంగనాయకులపేట, ఉప్పరపాలెం తదితర ప్రాంతాల్లో కమిషనర్ బుధవారం పర్యటించారు. పినాకిని పార్కును పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ పార్కు నిర్వహణకు అదనపు సిబ్బందిని నియమించుకుని, ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్, హార్టికల్చర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆదివారం జరగనున్న రంగనాథ స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని మాడవీధులలో ఎలాంటి ఆక్రమణలు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఎలాంటి భంగం వాటిల్లకుండా అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టాలని, క్రమం తప్పకుండా వీధులను శుభ్రం చేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్లపై ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైన్ కాలువల ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న రాంపులను తొలగించి పూడికతీత పనులను చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు కాకుండా బహిరంగంగా డ్రైను కాలువల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని కమిషనర్ ఆదేశించారు. పర్యావరణహితానికై 120 మైక్రాన్స్ కన్నా తక్కువ స్థాయి కల సింగల్ యూస్ ప్లాస్టిక్ ఉత్పత్తులైన క్యారీ బ్యాగులు, గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు, స్పూనులు తదితర ఉత్పత్తుల వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకొని ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని కమిషనర్ సూచించారు.అనంతరం స్థానిక పాత మున్సిపల్ ఆఫీసు ప్రాంగణంలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు. క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్. ఇ. రామ్ మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్ను దు, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా,అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు ఆర్డిఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ బదిలీ

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 12, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న. అర్షద్ ,బదిలీ ,చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నో ఆరోపణలకి గురై వేటుపడిన తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేకుండా వచ్చిన ప్రజలకు అనేక ఇబ్బందులు పెడుతూ తాజాగా ఉదయగిరి మండలానికి బదిలీ అయ్యారు.

నూతన తహశీల్దార్‌గా శ్రీనివాసులు

ఉలవపాడు, మార్చి 12, ప్రభాతవార్త ఉలవపాడు మండలం నూతన తహశీల్దార్‌గా టి.శ్రీనివాసులు బుధ వారం పదవి బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసులు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెం డెంట్‌గా పని చేస్తూ తహశీల్దార్ ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న తహశీల్దార్ లావణ్య కందుకూ రుకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం,మార్చి12,ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 56.033 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 900, కండలేరు వరద కాలువకు 200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.390 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక తయారు చేయడంలో అత్యంత శ్రద్ధ తీసుకోవాలి
జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 12, ప్రభాతవార్త బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో స్వర్ణాంధ్ర 2047 యాక్షన్ ప్లాన్‌ను నియోజకవర్గ స్థాయిలో తయారు చేసేందుకు , జి డి డి పి (స్థూల జిల్లా దేశీయఉత్పత్తి)పై వివిధశాఖల జిల్లా అధికారులు,నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు కార్యశాల (వర్క్‌షాప్) జిల్లా ప్రణాళికశాఖ అధికారి నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరం 2025 - 26నకు నిర్దేశించిన 15 లక్ష్యాన్ని సాధించడానికి స్థూల నియోజకవర్గ దేశీయ ఉత్పత్తి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం, ఆనందం, సంపద సృష్టి తో పాటు స్థిరమైన వృద్ధి రేటు లక్ష్యమన్నారు. నియోజకవర్గానికి ప్రత్యేకంగా అధికారుల వ్యవస్థ లేనందున మండల, జిల్లాస్థాయి విజన్ ప్లాన్ రూపొందించినట్లుగానే అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి రూపొందించిన ప్రణాళికయని, ఈ ప్రణాళిక స్థానిక అవసరాలను, భవిష్యత్తు అవసరాలను,ఆర్థిక,సామాజిక,పర్యావరణ పరిరక్షణ , సాంకేతిక రంగాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ప్రాంతీయ రహదారుల విస్తరణ,రవాణా వ్యవస్థ విస్తరణ, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉండేలా చర్యలు ఉండాలన్నారు. అలాగే గ్రామీణ, పట్టణ విద్యుత్ సరఫరా మెరుగు పర్చడం, వంద శాతం విద్యుదీకరణ లక్ష్యంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెంపులో భాగంగా స్థానిక పరిశ్రమలను ప్రోత్సాహించడంతో పాటు యంఎస్ యం ఈ లను ప్రోత్సాహించాలన్నారు.యువతకు నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన శిక్షణ నందివ్వాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు ప్రోత్సాహం అందించాలన్నారు. అలాగే ఆరోగ్యం, వైద్య సేవల విభాగం లో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవల విస్తరణ, పోషకాహార పెంపుదల,ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే విద్యా రంగం ఆధునికీకరణలో భాగంగా ప్రతి గ్రామంలో పాఠశాలలు, స్మార్ట్ క్లాసులు, డిజిటల్ విద్య, ఈలెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటర్నేషనల్ స్థాయిలో పరిశోధన సంస్థల ఏర్పాటు తదితర అంశాలతో పాటు చెరువుల, కుంటల సంరక్షణ, పర్యావరణహిత ఉత్పత్తుల వినియోగ ప్రోత్సాహం ఉండాలన్నారు.

ఈ విధమైన సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, మౌలిక వసతుల నుండి ఆరోగ్య, విద్య, పర్యావరణ పరిరక్షణ, సాంకేతికత, ఆర్థిక రంగాల్లో స్వల్ప, మధ్య, దీర్ఘకాల ప్రణాళికలతో అభివృద్ధి దిశగా ముందుకు సాగడం ప్రధాన ఉద్దేశ్యంగా తయారుచేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ కార్యశాల లో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, నెల్లూరు, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు అనూష, పావని, వంశీకృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025లో పాల్గొనండి

నెల్లూరు, కలెక్టరేట్, మార్చి 12, ప్రభాతవార్త వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025లో 18నుంచి 25 సంవత్సరం వయసు గల యువతీ యువకులు పాల్గొనవలెనని జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ ఓ ఆనంద్ కోరారు. యువత వారి యొక్క ఆలోచనలు దేశాభివృద్ధికి వారికున్న ప్రణాళికను పంచుకోవటానికి ఈ యూత్ పార్లమెంట్ 2025 ఒక మంచి వేదిక, అవకాశంగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన గోడప్రతులను కలెక్టరు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆసక్తి గల యువతీ యువకులుమై భారత పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకుని వికసీత్ భారత్ పై మీ ఆలోచన ఏంటో ఒక నిమిషం వీడియోని చిత్రీకరించి, వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ నెల్లూరు నోడల్ డిస్ట్రిక్ట్ పోర్టల్‌లో అప్లోడ్ చేయవలసిందిగా తెలియజేశారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 150 మందిని ఎంపిక చేసి జిల్లా స్థాయిలో మోఖికంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై మూడు లేక నాలుగు నిమిషాలు మాట్లాడే అవకాశం కల్పిస్తారు అని అన్నారు. ప్రభుత్వం నియమించబడిన ఐదుగురు జ్యూరీ మెంబర్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు ప్రకారం పది మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటుకు పంపించడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురిని ఎంపిక చేసి పార్లమెంటులో ప్రధానమంత్రి మోడీ సమక్షంలో యువత ఆలోచన తెలియజేసుకోవడానికి జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని తెలియజేశారు జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా పిలుపునిచ్చారు. పూర్తి వివరాల కోసం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం (8187814140), నెహ్రూ యువ కేంద్ర డిస్టిక్ యూత్ ఆఫీసర్ డాక్టర్ ఏ. మహేందర్రెడ్డి (99635 33440) సంప్రదించవచ్చునని తెలియజేశారు.

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరచండి
-విద్యార్థులకు స్టేషనరీ అందించిన మేయర్

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 12 ప్రభాతవార్త: మార్చి నెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలలో నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచాలని మేయర్ స్రవంతి ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్లో నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 1425 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టేషనరీ సామాగ్రిని మేయర్ బుధవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఏలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా ముగించాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా మున్సిపల్ హైస్కూళ్ల విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి నెల్లూరు నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని 16 మున్సిపల్ హై స్కూళ్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

తప్పులు లేకుండా రీ సర్వే చేపట్టండి : జిల్లా కలెక్టర్

బుచ్చి మార్చి 12 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాళెం పంచాయితీ పరిధిలోని పల్లాపల్లి గ్రామంలో రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పరిశీలించారు. పక్కాగా రైతుల భూములకు హద్దులు నిర్ధారిచేందుకు రెవిన్యూ బృందాలు గ్రామాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. రీ సర్వేలో ప్రభుత్వ భూముల వివరాలు,రైతుల పేర్లు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతు రీ సర్వే సమాచారం మీకు అధికారులు చెప్పారా! రీ సర్వే విషయమై మీకు నోటీసులు ఇచ్చారా ? మీ సమక్షంలో భూమికి కొలతలు వేసి హద్దులు చూపించారా... ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా.... అని అడిగి తెలుసుకున్నారు. రీసర్వే వివరాలను గ్రామసభనలు నిర్వహించి రైతులకు తెలియజేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.రీసర్వే రికార్డులు పక్కాగా నిర్వహించడం వట్ల సర్వే అధికారులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ వెంట జిల్లా సర్వే ల్యాండ్ రికార్డుల ఎడివై నాగ శేఖర్, డిఇ సత్య నారా యణ, తహసిల్దారు వెంక టేశ్వర్లు, సర్వేయర్ శ్రీనివాసులు,తదితరులున్నారు.

యువత పోరుతో అట్టుడికిన కలెక్టరేట్

నెల్లూరు జిల్లా యువత పోరులో పోటెత్తిన వైస్సార్సీపీ కార్యకర్తలు - వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, యువత

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 12, ప్రభాతవార్త బుధవారం ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలంటూ వైఎస్ఆర్సిపి క్యాడర్‌తో కలిసి కలెక్టరేట్ వరకు నిరసన, ర్యాలీ చేపట్టారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాగిన యువత పోరు కార్యక్రమం యువత, విద్యార్థులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో విజయవంతంగా సాగింది. ముందుగా వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తోపాటు,నియోజకవర్గాల సమన్వయకర్తలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి, నెల్లూరు వి ఆర్ సి సెంటర్ లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించిన అనంతరం సుమారు, 5 వేల మంది విద్యార్థులు, యువతతో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలన్న విద్యార్థులు, యువత నినాదాలతో ర్యాలీ హోరెత్తింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ర్యాలీ కలెక్టరేట్‌కు చేరుకున్న అనంతరం ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా అటు విద్యార్థులను, ఉద్యోగ కల్పన, నిరుద్యోగ భృతి, చేపట్టకుండా ఇటు యువతను కూటమి ప్రభుత్వం మభ్యపెడుతుందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఈరోజు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చక పోవడంతో ప్రజాగ్రహానికి గురైందని వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఇవాళ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో.. వారు చదువులకు దూరం అవుతున్నారని మండిపడ్డారు.అటు ఉద్యోగ కల్పన ఏమైనా సాగుతుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూడా.. చంద్రబాబు ప్రభుత్వం మొండి చేయ్యి చూపిందని, ఇది ఒక దుర్మార్గపు పాలనగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకువచ్చారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేస్తూ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టారని అన్నారు. చంద్రబాబు గవర్నమెంట్ లో పెండింగ్ లో పెట్టిన 2 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను కూడా జగన్మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత క్లియర్ చేయడం జరిగిందన్నారు. అయితే నేడు కూటమి సర్కార్ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు సంబంధించి ఆరు క్వార్టర్స్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఇలా అయితే విద్యార్థుల చదువులు ఎలా సాగుతాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్న కారణంగా కొన్ని చోట్ల కళాశాల వారు విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం లేదన్నారు.ఈ పరిస్థితుల్లో పేదవాడు ఉన్నత విద్యను ఏ విధంగా అభ్యసించ గలడని.. దీనికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు అంతేకాకుండా నిరుద్యోగులకు ఇస్తామన్న 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి హామీ కేవలం ప్రకటనకే పరిమితమైంది అన్నారు. అధికారంలోకి వస్తే 25 వేల పోస్టుల తో మెగా డీఎస్సీ ఇస్తామన్న చంద్రబాబు..ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత, కేవలం 16 వేల పోస్టులతో డీఎస్సీని ప్రకటించి 10 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు నోటిఫికేషన్ విడుదల చేయకుండా జాప్యం చేస్తూ, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2 లక్షల మంది వాలంటీర్ల జీవితాలు రోడ్డున పడ్డాయిన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాకపోవడంతో, వారంతా అభద్రతా భావనలో ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై గట్టి పోరాటం సాగిస్తామని హెచ్చరిం చారు. అనంతరం జిల్లాలోని ఇతర నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి..జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ని కలిసి విద్యార్థులు యువత ఎదుర్కొంటున్న సమస్యలపై మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నియోజకవర్గాల సమన్వయకర్తలు నల్లపరెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, ఆనం విజయ్ కుమార్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి , కిలివేటి సంజీవయ్య,బుర్ర మధుసూదన్ యాదవ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, మెరిగ మురళిధర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగా ర్జున , జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాల నుండి ఆవిర్భవించిన పార్టీ వైసిపి

మనుబోలు మార్చి 12 ప్రభాతవార్త : మనుబోలు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జాతీయ రహదారి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా హరిగోపాల్రెడ్డి మాట్లాడుతు వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ నాయకులకు, అభిమానులకు మరియు ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలో సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్ళలో అమలు చేసింది ఒకే ఒక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెన్షన్ తప్ప మరే ఇతర హామిలు అమలు చేయలేదని విమర్శించారు.ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని వైఎస్ఆర్ పార్టీ సవాళ్ళను సోపానాలుగా మలచుకొని తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందని అంతే కాకుండా ప్రజల కష్టాల నుండి ఆవిర్భవించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ అని జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్రెడ్డి అండదండలతో జిల్లాలో మరియు సర్వేపల్లి నియోజకర్గంలోని ఆ పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని మరలా అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం దాసరి బాస్కర్ గౌడ్ మాట్లాడుతు 9 నెలలకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ద్వేషిస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. పార్టీ వ్యవస్థాపకులు జగన్మోహన్రెడ్డి ఆశీస్సులతోజిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్రెడ్డి నాయకత్వంలో రాష్ట్రలో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ బలోపేతం చేద్దామని వైఎస్ఆర్ పార్టీ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. అనంతరం మనుబోలు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కడివేటి చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతు ఎన్ని పార్టీలు జతకట్టిన జగన్మోహన్రెడ్డి ఒక్కడికే 40 శాతం ఓట్ బ్యాంకుతో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ మొదటి స్థానంలో ఉందని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని మరచిపోకూడదని అన్నారు. ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసుకున్న దివంగత నేత వైఎస్ రాజశేఖర్రెడ్డి తరువాత అంతటి స్థానాన్ని సాధించింది జగన్మోహన్రెడ్డి అని కొనియాడారు. జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ముంగర రవీంద్రరెడ్డి తెలిపారు. అనంతరం అందరికి మిఠాయిలు పంచిపెట్టారు, ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెమాల సాయి మోహన్రెడ్డి, ఎంపిపి వజ్రమ్మ,కోటేశ్వరగౌడ్,ఆవుల తులసిరాంయాదవ్, ఏలూరు బాస్కర్రెడ్డి,దాసరి మహేంద్రవర్మ,నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుంజి రమేష్,దయాకర్గిరి, తదితర మండల నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆటో బోల్తా పలువురికి గాయాలు

సీతారామపురం మార్చి 12 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని నాగం పల్లి నుండి సీతారామపురంకి వెళ్ళే ఆటో గంధం వారి పల్లి దగ్గర ఆటో బోల్తాపడి పలువురుకి తీవ్రగాయాలు అయ్యాయి. ఈసంఘటనలో మాలపాటి రంగయ్య, భాగ్యమ్మ మరికొంతమందికి గాయాలు కాగా 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా రంగయ్య ను మాత్రం తలకు తీవ్రగాయాలు కావడంతో నెల్లూరు వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపి యువతపోరుకు తరలివెళ్లిన వైసిపి నేతలు

కావలి, మార్చి12 ప్రభాతవార్త : బుధవారం నెల్లూరులో జరిగిన వైసిపి యువతపోరు కార్యక్రమానికి వైసిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి నాయకత్వంలో వైసిపి నేతలు, యువత పెద్దఎత్తున తరలివెళ్లారు. కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డి నివాసం నుంచి యువతపోరుకు వెళ్లారు. మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు, స్టాంప్ వెండర్ షేక్.చెన్నయ్య కుమారుడు షేక్.పార్థు, పామంజి శ్యామ్ సంయుక్త ఆధ్వర్యంలో యువత తరలి వెళ్లింది. యువతపోరుకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి కార్యకర్తలను, యువతను బాగా సమీకరించి నెల్లూరుకు తీసుకువెళ్లారు.

ఎమ్మెల్సీ బీదను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే దగుమాటి

కావలి, మార్చి12 ప్రభాతవార్త : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నివాసంలో బుధవారం టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రను ఎమ్మెల్యే దగుమాటి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి ఆలింగనం చేసుకున్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికకావడంలో సహకరించినందుకు బీద రవిచంద్ర ఎమ్మెల్యే దగుమాటికి ధన్యవాదాలు తెలియచేశారు. ఎమ్మెల్సీ బీద, ఎమ్మెల్యే దగుమాటి ఇద్దరూ కొద్దిసేపు ఏకాంతంగా ముచ్చటించుకున్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన దంపతులను పరామర్శించిన ఎమ్మెల్యే

కావలి, మార్చి12 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం తాళ్లపాలెంలో అభిషేక్రెడ్డి దౌర్జన్యాలు వేగలేక పొలంవద్ద పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతు శివప్రసాద్రెడ్డి, ఆయన భార్య లక్ష్మికాంతమ్మలను మెరుగైన వైద్యంకోసం కావలి ఉమాచంద్ వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి వైద్యశాలకు వెళ్లి భార్య, భర్తలను పరామర్శించారు. వారికి ధైర్యంచెప్పారు. తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తప్పకుండా న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ ఉమాచంద్ను కోరారు. ఎమ్మెల్యే వెంట టిడిపినేత కండ్లగుంట మధుబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

జడ్పి ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజా కార్యక్రమం

పొదలకూరు, మార్చి 12, ప్రభాతవార్త ; జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విరువూరు నందు బుధవారం సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి పద్మజ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం మొదటగా శివాభిషేకం తరువాత సరస్వతి అమ్మవారి అభిషేకం, పూజ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజ అనంతరం అందరికీ ప్రసాదాలు భోజన సంతర్పణ నిర్వహించారు.

ఆర్యవైశ్య సంఘంచే విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

పొదలకూరు, మార్చి 12, ప్రభాతవార్త పొదలకూరు గ్రామంలోని గేట్ సెంటర్ వద్ద డిఎన్ఆర్ జడ్పి ప్రభుత్వ బాలికల హై స్కూల్లో బుధవారం సరస్వతి పూజ సందర్భంగా 10వ తరగతి విద్యార్థినులు 140 మందికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ కొంత మంది దాతృత్వంతో, సహకరించిన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మనమందరం ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అమర్తలూరు చెంచయ్య, పొట్టి సుధాకర్, రాజాసురేంద్ర, కృష్ణం రమణయ్య, పిన్నెల ప్రభాకర్, తన్నీరు సురేష్ బాబు, ఆకులూరు విజయ, ఆకులూరు హేమంత్, ఆకులూరు చంద్ర, కృష్ణం శ్రీనివాసులు, రాచపూటి వెంకటరమణ, కాకుమాని చంద్ర, పైడా కామేష్, చిట్టూరి సుబ్రమణ్య స్వామి, ఉరిమి రమణయ్య, గుజ్జం దొరసానయ్య, నాగ సుజీవన్, గుజ్జం మీరా మధులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంతసాగరం,మార్చి12,ప్రభాతవార్త: మండలంలోని సోమశిల లో బుధవారం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు ముత్తంశెట్టి కృష్ణ, మండల అధ్యక్షుడు ఉదయగిరి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనసేన పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించి భారీ కేక్ను కట్చేసి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్కుమార్, పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసభరత్, డిస్ట్రిబ్యూటర్ చైర్మెన్ ప్రసాద్నాయుడు , హ్యూమన్రైట్స్ జిల్లా అధ్య క్షుడు కానుగల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

సైదాపురం, మార్చి 12, ప్రభాతవార్త : మండలంలోని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరిని విక్రయించుకుని గిట్టుబాటు ధర పొందాలని బయట ఉన్న దళారులను నమ్మి మోసపోవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని కలిచేడు, దేవరవేమూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ డైరెక్టుగా ఏజెన్సీతో గాని, మిల్లర్లతో గాని దళారులతో మాట్లాడితే నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరిని విక్రయించుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మస్తాన్, శ్రీకర్, రాజారావు, రైతులు పాల్గొన్నారు.

కాకాణి వీధి రౌడీకన్నా హీనంగా వ్యవహరిస్తున్నాడు..

పొదలకూరు, మార్చి 12, ప్రభాతవార్త : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి, తమ నాయకుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శిస్తూ, గోరంగా అవమానిస్తున్నాడని మాట్లాడేటప్పుడు వీధి రౌడీకన్నా హీనంగా ఆయన శరీర వ్యాయామం చేస్తున్నారని పొదలకూరు టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు కాకాణి వ్యవహార శైలిని తప్పు పట్టారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మండల టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్ బాబు మాట్లాడుతూ నోరు తెరిస్తే కాకాణి అబద్దాలేనని ఒక్కరోజైన నిజం మాట్లాడాడా అని ఆయన నిలదీసారు. తమ నాయకులు సోమిరెడ్డి ఏ రోజు అబద్ధం ఆడడని అన్ని నిజాలే మాట్లాడుతారని గోరంగా ఓడిపోయిన కాకాణి విచ్చక్షణా జ్ఞానాన్ని కోల్పోయి నోటికొచ్చినట్లు దూషించడం ఆయనకు సబబేనా అని ప్రశ్నించారు. మండలంలోని రుస్తుం మైన్స్లో అక్రమంగా మందు పదార్థాలతో బ్లాస్టింగ్ జరుగుతుందని గిరిజనులను ఆరోపించిన నేపథ్యంలో తమ నాయకుడు పక్కా ఆధారాలతో సంఘటనా స్థలానికి వెళ్ళి అక్రమంగా చేస్తున్న దోపిడిని అరికట్టింది వాస్తవమా కాదా అని ఆయన గుర్తు చేశారు. రామదాసు కండ్రిగలో 57 ఎకరాలు తన అల్లుడికి కట్టబెట్టింది నిజం కాదా అని ఆయన అడిగారు. ఈ విషయాలపై గతంలో కాకాణి మాట్లాడుతూ తనకు తెలియదు అనటం ఆయన అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. సర్వేపల్లి ప్రజలకు తాగు, సాగు నీరు అందించేందుకు అహర్నిశలు కృషి చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని దరిద్రుడు అని కాకాణి సంబోధించడం ఆయన జడ్పి చైర్మన్గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసినా నేర్చుకున్న బుద్ధి, జ్ఞానం ఇదా అని సర్వేపల్లికి ఏమీ చేయలేకపోయిన కాకాణి అష్టదరిద్రుడు కాదా అని మేము అడుగుతున్నామని సర్వేపల్లి ప్రజలు నవ్వుకుంటున్నారని మస్తాన్ బాబు కాకాణి పై ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోడూరు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా మంత్రిగా వెలగబెట్టిన కాకాణి వ్యవహార భాష అత్యంత జుగుప్సాకరంగా ఉందని 65 కోట్ల రూపాయిలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చేపట్టి చేజర్ల, పొదలకూరు, వెంకటాచలం మండలాలకు సాగు నీరు అందించిన ఘన చరిత్ర సోమిరెడ్డిదని ఆయనను దరిద్రుడు అని మాట్లాడటం ఆయనకే చెల్లుబాటు అవుతుందని, మా వంటి మండల స్థాయి నాయకుల చేత మరొక సారి చెప్పించుకోకుండా ఉండాలని అంటూ రాజ్యసభకు వెళ్లాల్సిన కాకాణి అని వెంటనే తేరుకొని నాలుక కర్చుకున్నారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు ఒక్కసారిగా నివ్వేరపోయారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బొడ్డులూరు మల్లికార్జున నాయుడు, బత్తెయ్య నాయుడు, మల్లి యాదవ్, ముస్లిం నాయకుడు జమీద్, శీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావదినోత్సవ వేడుకలు

ఆత్మకూరు,మార్చి12,ప్రభాతవార్త: వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆత్మకూరులోని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వైసిపి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించిన నాయకులు అనంతరం కేక్ కట్చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో బాణాసంచా కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్రెడ్డిలు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి మరణించిన సమయంలో రాష్ట్రాన్ని వెలుగుబాటలో నడిపించాలని పార్టీ అధ్యక్షుడు వైఎస్జగన్మోహన్రెడ్డి2011 మార్చి 12న వైఎస్ఆర్సిపి ని ప్రారంభించారన్నారు. విపత్కర పరిస్థితుల్లో పార్టీని ఏర్పాటు చేసి పార్టీ అధికారంలోకి వచ్చే వరకు ఎన్నో ఒడిదుడుకలను ఎదుర్కొన్నారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజలకు సంక్షేమ పాలన అందించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని , చెప్పిన ప్రతి హామీని ప్రజలకు చేరేలా పోరాటాలు సాగిస్తామన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలిచేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డిలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉన్న పలువురు నాయకులు, కార్యకర్తలను, జిల్లా, నియోజకవర్గ స్థాయి పార్టీ పదవులు పొందిన వారిని పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్రెడ్డి పార్టీ కండువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్రెడ్డి, నియోజకవర్గ మహిళాకన్వీనర్ , జడ్పీటిసి సభ్యులు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, జిల్లా యాక్టివ్ సెక్రటరీ పులిమి రమేష్రెడ్డి, మర్రిపాడు మండల కన్వీనర్చెన్ను వెంకటేశ్వరరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, నియోజకవర్గ పలు విభాగాల అధ్యక్షులు నందా ఓబులేశు, బొమ్మిరెడ్డి రవికుమార్రెడ్డి, నందవరం ప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు , భారీ స్థాయిలో నియోజకవర్గ నాయకులు, యువత పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు పరిక్షాసామాగ్రి పంపిణీ

మర్రిపాడు,మార్చి12,ప్రభాతవార్త: మండలంలోని బ్రాహ్మణపల్లిలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరిక్షల సందర్భంగా పరిక్ష అట్టలు, పెన్సిల్స్, స్కేల్స్, రబ్బర్స పెన్స్, పౌచ్లు తదితర విద్యాసామాగ్రిని బుధవారం కాంగ్రెస్పార్టీ మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రభుత్వ విద్యా పథకాల ద్వారా విద్యార్థులకు లభిస్తున్న ప్రనయోజనాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధి కోరిన ఉదయగిరి ఎమ్మెల్యే

ఉదయగిరి, మార్చి 12, ప్రభాతవార్త : ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అసెంబ్లీ సమావేశంలో జీవో అవర్లో కొన్ని ప్రశ్నలకు సమాధానాలు కోరారు. గతంలో తాను సంధించిన ప్రశ్నలకు ఇప్పటికి సమాధానం రాలేదని ఆయన స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని గత 40 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాలకులు లేరని ఆవేదన వ్యక్తం చేస్తూ నందనవనం వరకు రోడ్ల భవనాల శాఖ ఆధ్వర్యంలో ఉన్న రోడ్డును అభివృద్ధి పరచాలని అదేవిధంగా వింజమూరు ఆత్మకూరు, కలిగిరి, సంగం రహదారులను అభివృద్ధి పరచాలని కోరారు. రోడ్లు భవనాల శాఖమినిస్టర్ ప్రత్యేక దృష్టికి సారించి ఈ రహదారులు పూర్తి చేయించే విధంగా చొరువ తీసుకోవాలని కోరారు. ఉదయగిరి నుంచి నందనవనం వరకు ఇప్పటికి ఎన్నో ప్రమాదాలు జరిగాయని ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో లెక్క కూడా లేదని ఉదయగిరి జిల్లా కేంద్రానికి 110 కిలో మీటర్ల దూరం ఉందని ఎలాంటి అవసరం వచ్చిన జిల్లా కేంద్రానికి ఆ రహదారి వెంట రావాల్సిందేనని ఆయన తెలియజేశారు. అలాగే 2023 సంవత్సరం సెప్టెంబర్ నుంచి 2024 అక్టోబర్ మధ్య సంవత్సరం వరకు వితంతు పింఛన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. శాసనసభ్యులు అసెంబ్లీలో ప్రశ్నించిన తీర్పు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 40 సంవత్సరాలుగా శాసనసభలో ప్రశ్నించిన శాసనసభ్యులు లేరని ఈ ప్రాంత అభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి కార్యదీక్షకు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉదయగిరిలో వైఎస్సార్సీపీ ఆవిర్భావ వేడుకలు

ఉదయగిరి, మార్చి 12, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని పెట్రోల్ బంకు దగ్గర బుధవారం వైఎస్సార్సీపీ నాయకులు వైసీపీ ఆవిర్భవించి నేటికి 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో ఉదయగిరిలో ఆ పార్టీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచి పెట్టారు. సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ పాలనలో పేద మధ్య తరగతి కుటుంబాలకు ప్రజా సంక్షేమ పాలన అందినట్లు ఆయనతెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గానుగపెంట శ్రీనివాసులురెడ్డి, మాజీ కొటాలపల్లి సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, మాజీ వర్క్స్ బోర్డు డైరక్టర్ ఎస్థాని హుక్కులరెడ్డి, గురవయ్య, వెంకట రమణయ్య, ప్రసాద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాణాసంచా పేలుడులో ఆటో దగ్ధం

బిట్రగుంట మార్చి 12(ప్రభాతవార్త): బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకొంది.దేవస్థానం ఉత్తరద్వారం వద్ద గ్రామోత్సవం జరిగే సమయంలో హనుమంతుని వాహనం పైన దేవుడు కొలువై పూజలు అందుకొంటున్నాడు. ఉత్సవంకోసం బాణాసంచా ఆటో లో సిద్ధం చేసి గరుత్మంతుని విగ్రహంవెనకాల ఉంచారు అదే సమయంలో గ్రామోత్సవం వాహనం బయలుదేరుతున్నదని సంకేతాలు ఇచ్చేందుకు బాణాసంచా పేల్చడంతో పేల్చిన బాణాసంచా ఆటోలో ఉన్న బాణసంచా సామాగ్రిపై పడడంతో ఒక్కసారిగా మంటలు పేలుళ్ల శబ్దాలు వినపడ్డాయి. దీంతో భక్తులంతా భయభ్రాంతులకు గురయ్యారు. అదే సమయంలో అక్కడ ఉన్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పోలీస్లను, గ్రామపెద్దలను అప్రమత్తం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఆటో పూర్తిగా కాలిపోగా ఆటో నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కావడంతో అతనిని అప్పటికప్పుడే వైద్య చికిత్స నిమిత్తం కావల్ లోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు అయితే పేలుడు ఘటన వల్ల పెద్ద ప్రమాదమే తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఉచిత కుట్టు శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

బిట్రగుంట మార్చి 12(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కొరకు బీసీ, కాపు,ఈబిసి ,కమ్మ ,రెడ్డి ఆర్యవైశ్య ,క్షత్రియ మరియు బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన మహిళలకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపి డిఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇందుకోసం అర్హులైన 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి,తెల్ల రేషన్ కార్డు ,ఆదాయ, కుల ధ్రువీకరణ మరియు ఆధార్ కార్డు కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు..శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేటప్పుడు 45 రోజులు 8 గంటలు లేదా 60 రోజులు 6 గంటలు లేదా 90 రోజులు4గంటలు శిక్షణ కాలాన్ని ఎంపిక చేసుకొనవలెను. ఎంపిక చేయబడిన లబ్ధిదారులలో 75 పైగా హాజరు కలిగి పూర్తిస్థాయి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ మరియు కుట్టు మిషన్ ఉచితంగా అందజేయబడును. ఆసక్తి కలిగిన మండలంలోని మహిళలు స్థానిక సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకొనవలసినదిగా సూచించారు.

బిఎమ్ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఆహారపొట్లాలు పంపిణి పంపిణీ

బిట్రగుంట మార్చి 12(ప్రభాతవార్త) : బోగోలు మండలం లోని కోవూరు పల్లి గ్రామానికి చెందిన కైపు వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైనారు.కాగా బుధవారం ఆమె పెద్దకర్మ సందర్భంగా మిగిలిన ఆహారంను బిఎమ్ఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా మరియు వారి మిత్ర బృందం అక్కడకు చేరుకొని ఆహారం సేకరించి ముంగమూరు ఆదరణ కేంద్రంలో సభ్యులకు హైవే మీద ఉన్న పేదలకు పంచడం జరిగినది.బిఎమ్ఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల్లా మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఆహారం మిగిలిన వృధా కానివ్వకుండా తెలియజేస్తే మేము ఆహారాన్ని సేకరించి పేదలకు అనాధలకు అభాగ్యులకు పంచి పెడతామని తెలిపారు ఆహారం పంచిన కైపు వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని దేవుడు చల్లగా చూడాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు కోట జనార్దన్ రెడ్డి, కైపు అనిల్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెంకటాచలం,మార్చి 12,ప్రభాతవార్త: పెద్దలు మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య

కూటమి పాలనలో సంక్షేమ పథకాలకు తూట్లు

వైసిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి

ముత్తుకూరు, మార్చి 12, ప్రభాతవార్త ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయ డంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని వైసిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మం డల పార్టీ కార్యాలయంలో వైసిపి పార్టీ ఆవి ర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. పార్టీ జెండాను మండల కన్వీనర్ మె ట్టావిష్ణువర్ధన్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పంటపాల్యెం సర్పంచ్ ఆల పాక శీనయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అధికారంలో ఉ న్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని ఈ కూటమి ప్ర భుత్వం సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందన్నారు. వైసిపి పాల నకు, కూటమి పాలనకు గల వ్యత్యా సాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలందరూ మరలా వైసిపిని అధికారానికి తీసుకువచ్చి మళ్ళి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేయను న్నట్లు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు శివప్రసాద్, జడ్పిటిసి బందెల వెంకట సుబ్బయ్య, ఎంపిపి గం డవరం సుగుణ, గండవరం సూరి, మైనారిటీ నాయకులు అగ్ని, తిన్నెలపూడి బ్రహ్మానందం, కట్టా సుబ్బ య్య, పాగాలి శ్రీకాంత్, హరికృష్ణ, కృష్ణ, అశోక్ రెడ్డి, నేలటూరు సర్పంచ్ బత్తాని కనకయ్య, దర్శగుంట సాగర్, సాయి, నవీద్ భాషా, రితేష్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

కావలిరూరల్, మార్చి12 ప్రభాతవార్త కావలిరూరల్ మండలం తాళ్లపాలెం పంచాయితి రామచంద్రాపురం గ్రామానికి చెందిన మండల మాజీ టిడిపి అధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు తల్లి వెంకటసుబ్బమ్మ పెద్దకర్మ బుధవారం వారి స్వగృహంనందు జరి గింది. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యుల దగుమాటి వెం కటకృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమా లలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

కల్లుగీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

బుచ్చి మార్చి 12 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలం రామచంద్రపురం లో ఇటీ వల ఐతా నరసింహులు అనే కల్లుగీత కార్మి కుడు ఈత చెట్లు గీస్తు ప్రమాదవశాత్తు అ గ్ని ప్రమాదానికిగురై కాలినగాయాలతో హా స్పట్లో మృతి చెందాడు. ఆ గీత కార్మికుని కుటుంబాన్ని నెల్లూరు జిల్లా గౌడ కల్లు గీత పారిశ్రామికుల సంఘం,గౌడ సేవాసమితి ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత కో సూరు గోవిందయ్య గౌడ్ ఆశ య సాధన నిమిత్తం ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజ శేఖర్ గౌడ్ పర్యవేక్షణలో జిల్లా గౌడసంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ పరామర్శించి 20 వేల రూపా యాలు ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా ఉపాధ్యాక్షులు ఉప్పల రామకృష్ణయ్య గౌడ్, తాతా రమణ య్యగౌడ్, తాతా సుబ్బారావు గౌడ్, దాసరి హజరత్‌గౌడ్, యువత కోశాధికారి కోసూరు చిన్నగో విండ్‌గౌడ్, దాసరి అం కయ్య గౌడ్, ఎర్రగర్ల కోటయ్యగౌడ్, యువత సభ్యులు అల్లూరు ప్రశాంత్‌గౌడ్, యు వత సభ్యులు అల్లూరు ప్రశాంత్ గౌడ్ గ్రామ గౌడ సంగీయులు,కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కోటిపందెం స్థావరంపై రూరల్ పోలీసులు దాడులు

కావలిరూరల్, మార్చి12 ప్రభాతవార్త కావలిరూరల్ పోలీసుస్టేషన్ ఇన్స్పెక్టర్ జి.రాజేశ్వ రరావు ఉత్తర్వులమేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరు మలరెడ్డి వారి సిబ్బందితో కలిసి కా వలి మండలం అన్నగారిపాలెంవద్ద వెలసిఉన్నశ్రీముందెర పొట్టె మ్మ తల్లి గుడి సమీపంలోగల ఖాళీస్థలంలో కొంత మం ది కోడి పందేలు ఆడుతుండగా దాడిచేసి 800ల రూపాయలనగదు, రెండు కోడిపుంజులను,ఇద్దరు వ్యక్తులను అదుపుకోకి తీసుకుని కేసు నమోదు చేయడంజరిగింది. జి.రాజే శ్వరరావు మా ట్లాడారు. కావలి రూరల్ మండలంలో ఎక్కడైనా గ్రామాలలో పేకాట, కోడిపందేలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే తెలియచేయాలని కోరారు.

టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులు

మర్రిపాడు,మార్చి12,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమంకొరకు బిసి-ఎ, బిసి-బి, బిసి-సి,బిసి-డి, బిసి-ఇ కుటుంబాలకు చెందిన మహిళలకు సబంధిత కార్పోరేషన్ల ద్వారా టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. 18సంవత్సరాల నుండి 50సంవత్సరాలమధ్య వయ సు కలిగి , తెల్లరేషన్‌కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ , ఆధార్‌కార్డును కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అర్హత కలిగి ఉంటారు. శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేటప్పుడు 45రోజులు, 8గంటలు, 60రోజులు-6గంటలు , 90రోజులు -4గంటలు శిక్షణాకాలాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. ఎం పిక చేయబడిన లబ్ధిదారుల్లో 75శాతం పైగా హాజరు కలిగి పూర్తిస్థాయి శిక్షణపొందిన వారికి సర్టిఫికేటల్, కుట్టుమిషన్ ఉచితంగా అందజేస్తారన్నారు. ఆసక్తి కలిగిన మర్రిపాడు మండలంలోని మహిళలు స్థానిక సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ

వింజమూరు, మార్చి 12, ప్రభాతవార్త మండలం ఊటుకూరు ఉ న్నత పాఠశాలలో పదో తరగతి చదు వుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు జనసేన పార్టీ నా యకులు గవ్వల వెంకీ తన సొంత నిధులతో విద్యా ర్థులకు రేపు జరగబోవు పరీక్షలకు సంబంధించి వి ద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. బుధవారం జరి గిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన మండల అ ధ్యక్షులు బండారు సత్యనారాయణ, వెంకీ గవ్వల పా ల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రహంతుల్లా ఈ సందర్భంగా మాట్లాడుతూ గవ్వల వెంకీ పాఠశాల పూర్వ విద్యార్థినీ తాను చదివిన పాఠశాలకు ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమా లను చేపట్టి వారిని ఎంతగానో ప్రోత్సహిస్తూ ఉంటారన్నారు. అనంతరం బండారు సత్యనారాయణ, గవ్వల వెంకీ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖ రాలు అధిరోహించాలంటే పదో తరగతి పరీక్షలు భయం లేకుండా రాయడం ద్వారా మంచి విజయాన్ని సాధించాలన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆపదలో ఉన్న వారికి ఎలా సహాయం చేస్తాడో మా నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నంతలో కొంత సహా యం చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ఇతరులకు సహాయం చేసే గుణం అలవర్చుకొని సమాజంలో మంచిగా మెలగాలని ఆయన కోరారు.

చాకలికొండ పీహెచ్‌సీ డవలప్‌మెంట్ కమిటీ సమావేశం

వింజమూరు, మార్చి 12, ప్రభాతవార్త మండలం చాకలికొండ పీహె చ్‌సీ నందు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అధ్యక్షత న ఏర్పాటు చేశారు. సమావేశంలో డాక్టర్ ముర ళీధర్ మాట్లాడుతూ హాస్పిటల్ నందు హెచ్‌డీఎఫ్ నిధులను కమిటీ సభ్యులు అంగీకారం ప్రకారం హాస్పిటల్ అభివృద్ధి కొరకు ఉపయోగించడం జరు గుతుందని, 10 అంశాల అజెండాతో ఈ తీర్మానాన్ని ఏఖీభవిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. హాస్పిటల్ నందు మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం,పరిసరాల పరిశుభ్రత,అవసరమైన స్టేషనరీ,బోర్లు మరమ్మ త్తులు,మందుల రవాణా, శానిటేషన్ వ్యవస్థ వంటి పనులు చేయడానికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు.

పూర్వ విద్యార్థులచే పరీక్ష సామాగ్రి పంపిణీ

వింజమూరు, మార్చి 12, ప్రభాతవార్త చాకలకొండలోని రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో పూర్వ విద్యార్థులు పాఠశాల లోని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బుధ వారం ప్రధానో పాధ్యాయులు పోలుబోయి న రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో 17 నుంచి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థినీ,విద్యార్థులకు ఇదే పాఠశా లలో చదివిన పూర్వ విద్యార్థులైన మబ్బు వెంకట ప్రసాద్(లాస్య స్టూడియో అధినేత), ప్రముఖ వ్యాపారవేత్త కాకర్ల మాల్యాద్రి పిల్లలకు అవసరమైన పరీక్షా సామాగ్రిని అందించారు. పూర్వ విద్యార్థులైన మబ్బు వెంకట ప్రసాద్ మాట్లాడుతూ అదేవిధంగా ఈ సంవత్సరం పదో తరగతిపరీక్షలు విద్యార్థులు చక్కగా రాసి స్కూల్ స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు తగిన పారితోషికం ఇచ్చి సత్కరిస్తామన్నారు. పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కోనుగోలు కేంద్రాలలో రైతులకు గిట్టుబాటు ధర

వేపినాపి(రాపూరు),మార్చి12ప్రభాతవార్త రైతులు వారు పండించిన పంటను ధాన్యం కోనుగోలు కేంద్రాలలో విక్రయించడం ద్వారా వారి పంటకు గిట్టుబాటు ధర పోందవచ్చని రాపూరు మండల వ్యవసాయాధికారి సోమసుందర్ తెలిపారు. బుదవారం రాపూరు మండలంలోని వేపినాపి,నేల్లేపల్లి గ్రామాలలో నిర్వహించిన పోలం బడి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు వారు సాగుచేస్తున్న పంటకు సంబం దించిన వివరాలను రైతు భరోసా కేంద్రాలలో నమెదు చేసుకోవాలని,ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పలవురు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

వరికుంటపాడు, మార్చి 12, ప్రభాత వార్త జనసేన పార్టీ ఆవిర్భావం సంద ర్భంగా మండలంలోని తోటచెరువుపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జ నసేన జెండాను పార్టీ మండల అధ్యఓలు రసూల్ పఠాన్, ఉపాధ్యక్షుడు యాదగిరి ప్రభాకర్‌లు ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన స్తూపం జనసేన పత కాన్ని ఆవిష్క రించి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మం డల అధ్యక్షుడు రసూల్ పఠాన్ మాట్లాడుతూ 14వ తేదీన పిఠా పురంలో జరగనున్న 11వ జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను జనసైనికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరా రు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికి మంచి పరిపాలన అం దుతుందని పేర్కొన్నారు. తమ అధినేత, రాష్ట్ర మంత్రి వర్యు లు పవన్ కళ్యాణ్, రాష్ట్ర పరిపాలనలో భూమిక పోషిస్తున్నారని అన్నారు. వరికుంటపాడు మండలంలో జనసేన పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అనంతరం పెది రెడ్డిపల్లి ఉన్నత వరికుంటపాడు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. జనసేన నేతలు నాగేశ్వరరావు, కాకుమాని వెంకట్, మేడిద వెంకట్, అవినాష్, వెంగళ్‌రావు, జగదీష్, నిఖిల్, రవి, శివాజీ పాల్గొన్నారు.

కండలేరులో 50.607 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),మార్చి12ప్రభాతవార్తమండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి50.607 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 885 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 110 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 160 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1155 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

డాక్యుమెంట్ పోయినది

మాదాల బాలవెంకటేశ్వర్లు తండ్రి గురవయ్య కు సంబంధించిన కొత్తూరు గ్రామం, నెల్లూరు బిట్-1, సర్వే నెంబరు 1945లో 76 చ॥గ॥ లేక 9.5 అంకణముల ఇంటి స్థలం డాక్యుమెంట్ నెంబరు 8456/2000 గల ఒరిజినల్ ఇంటి డాక్యుమెంట్ నెల్లూరు నుండి కావలికి బస్సులో వస్తుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.
సెల్: 9701693656

రిటైర్డ్ పీఈటీకి చేజర్ల ఘన నివాళి

కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త : కోవూరుకు చెందిన రిటైర్డ్ పీఈటీ ఉపాధ్యాయిని వి. కాంతమ్మ చిత్రపటానికి బుధవారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్ది వారిని భావి భారత పౌరులుగా తయారు చేయడంలో కాంతమ్మ కీలకపాత్ర పోషించా రన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సాను భూతి తెలియజేశారు. నేతలు, విజయ్, మురళీ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, ఇనమడుగు కోవూరు మండలము
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.01/2025 తేది.11 -03 -2024

టెండరు ప్రకటన

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలము, ఇనమడుగు గ్రామ పంచాయితీ 2024-2025సం%శ్రీశ్రీ%నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన ఐటములు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లుకోరుబడుచున్నవి. టెండర్లులో పాల్గొనదలచిన వారు తేది 24-03-2025సోమవారం ఉదయం 10-30 గంటల నుండి మద్యాహ్నం 3-00 గంటల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మద్యాహ్నం 3.30 గంటలకు హాజరు కాబడిన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యుల్ ప్రకారము ఆయా ఐటముల ఎదురుగా చూపిన దరవత్తులు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయువేళలలో తెలుపబడును.

ప.నెం.	టెండర్ వివరములు	టెండర్ ధరావత్తు
1	తేది.01.04.2025 నుండి 31.03.2026 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణకు ప్రతి నిత్యం (9) ఎనిమిది మందిని,పారిశుద్ధ్య పనులు నిర్వాహణకు సానిటరి మెస్రి (1) ఒకరు, వీధి విద్యుత్ దీపముల నిర్వహణ (1) ఒకరు, మంచినీటి సరఫరా నిర్వహణ స్కీము పనులు చేయుటకు (1) ఒకరు, డేటా ఎంట్రీ ఆపరేటర్ (1) ఒకరు, ట్రాక్టర్ డ్రైవర్ పోస్ట్ (1) ఒకరుపైప్ లైన్ రిపేర్లులు చేయుటకు ఫిట్టర్ (1) మొత్తం వెరశి 14 మందిని దినసరి కూలీ పై సిబ్బందిని సరఫరా చేయుటకు ఒక రోజుకు ఒక్కరికి కూలి రేటు పొందుపరచి టెండరు దాఖలు చేయగలరు.(షరతులు వర్తించును).GO MS NO.551, Dt: 27.03.1999 నిబంధనలుకు లోబడియుండవలెను	1000.00
2	2025-2026 సం॥నకు ప్రజారోగ్యం సిబ్బందికి అవసరమగు బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఫినాయిల్,పురికొస, గడలు, టెంకాయపుల్లల చీపర్లు మరియు పారిశుద్ధ్య వస్తువుల విడిభాగములు దఫాలు వారిగా సప్లయి చేయుటకు	100
3	2025-2026 సం॥నకు పి.డబ్ల్యు.ఎస్ స్కీమ్ విడిభాగములు దఫాలు వారిగా సప్లయి చేయుటకు	100
4	2025-2026 సం॥నకు మోటారు రీవైండింగ్ మరియు రిపేర్లు చేయుటకు (అనుభవంగల మెకానిక్ ల వారిచే)	100
5	2025-2026 సం॥నకు గ్రామ పంచాయతీకి అవసరమగు ఎల్.ఎఫ్.బుక్స్ అండ్ పారమ్స్ అండ్ స్టేషనరి సామాన్లు సప్లయి చేయుట.	100

సం/- మక్కేన నాగరాజు
పంచాయితీ కార్యదర్శి, ఇనమడుగు గ్రామపంచాయితీ.

ఘనంగా వైస్సార్సీపీ 15 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పొదలకూరు, మార్చి 12, ప్రభాతవార్త పొదల కూరు పట్టణంలోని పంచాయతీ బస్టాండ్లో వైఎస్సార్సీపీ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అదేశాలతో ఘ నం గా నిర్వహించారు.. అనంతరం వైసీపీ జెం డా ను ఎగరవేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కోనం చిన్న బ్రాహ్మ య్య పొదలకూరు సచివాల కన్వీనర్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, వైసీపీ కార్యకర్తలు, నాయకులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని 2029లో కచ్చితంగా వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను రాష్ట్రంలో అన్ని నియో జకవర్గాల్లో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున తెలుగుదేశం పార్టీ గెలిచిందని, టిడిపి పార్టీకి ఓటు వేసిన ప్రజలు ఎందుకు ఓటు వేసామని బాధపడుతున్నారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసారని, ముఖ్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసి డైరెక్ట్‌గా లబ్ధిదారుల ఖాతాల్లో నగదును జమ చేసేవారని, పెన్షన్ల పెంపు, సచివాలయాలు,విద్యార్థులకు విద్యా దీవన,విద్యా కానుక వంటి ఎన్నో కార్యక్రమాలను అందజేశారని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రజలంతా టిడిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గమనిస్తున్నారని 2029లో ప్రజలు తమ ఓటు రూపాన వారికి బుద్ధి చెప్తారని, కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్య పడద్దని , సర్వేపల్లి నియోజకవర్గం లో మన ప్రియతమ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దేగపూడి సర్పంచ్ ఓబుల్ రెడ్డి, ఎంపీటీసీలు కేతు రామిరెడ్డి,గుంటి శ్రీనివాసులు, గంగవ రపు లక్ష్మి, కళ్యాణి, షాకిర బేగం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ వింగ్ కన్వీనర్ పులపుత్తూరు శకుం తలమ్మ, వైసీపీ వార్డు మెంబర్లు హరి, అంజాద్ నాయకులు గంగవరపు, వేణు గోపాల్ రెడ్డి, చిన్నపురెడ్డి, మయూరినారాయణ,చాటగొట్ల నాయకులు, నలగర్ల. పెంచలయ్య రెడ్డి,వీరువూరు నాయకులు దశకం టాద్రి శర్మ, దాడిబత్తిన భాస్కర్ రెడ్డి, ఎనమల శ్రీనివాసులురెడ్డి, యాతం పెంచలరెడ్డి, పంజుల శంకర య్య, నారాయణ రెడ్డి, కాలంశెట్టి లోకేష్, కుడుముల రామకృష్ణ బాలకృష్ణ. ఆకాటిచంద్ర,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

లింగసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రమైన లింగసముద్రంలో వైసీపీ మండల కన్వీనర్ నోటి వెం కటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. బుధవారం వైసీపీ మండల కార్యాలయం నుండి బయలుదేరి స్థానిక తిరుమణిశెట్టి కోటయ్య సమాధి దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేక్‌లుకట్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ట్రెజరర్ సెక్రటరీ ఆర్గనైజర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షఫీ, సర్పంచ్ పులి పెద్ద రాఘవులు, గొర్రెపాటి చెంచురామయ్య, ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు, సర్పంచ్ డబ్బుగొట్టు మల్లి ఖార్జున, గారపాటి మహేంద్ర, కిలారి, సురేంద్ర, పెన్నా రమణయ్య, ఉండేలా ఆదినారాయణరెడ్డి, చీమల శ్రీనివాసులు యాదవ్, బట్టరుశెట్టి రాఘవ నాయుడు, కళ్లగుంట ప్రసాద్, వంకదారి అనిల్, గనగనపల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కొమ్మి పోతులూరయ్య, కిలారి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

కొండబిట్రగుంట లో ఆయుష్ శాఖ ఉచిత వైద్యశిభిరం

బిట్రగుంట మార్చి 12(ప్రభాతవార్త): బోగోలు మండలం కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే యాత్రికుల కోసం బుధ వారం నుండి 3 రోజుల పాటు ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నారు. ఆయుష్ శాఖ తరుపు ననిర్వహించే ఈ శిభిరం లో ఆయు ర్వేద మందులు ఉచితముగా భక్తులికి ఇవ్వ డం జరిగింది. ఈశిబిరంలో డాక్టర్.చంద్రశేఖర్ డాక్టర్ ఎస్.కె హలిమోలా,డాక్టర్ కృష్ణయ్య డాక్టర్ రాజన ర్సింహ,డాక్టర్ శ్రీరేఖ.సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జీఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త : కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరి ధిలోని ఐదు మండలాలకు సం బంధించిన ఆయా మండలాల్లోని మం డల వ్యవసాయాధికారులు జీఏపీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వ్యవసాయ సహాయ సంచాలకులు సుజాత అన్నా రు. కోవూరులోని వ్యవసాయ శాఖ కా ర్యాలయంలో బుధవారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవ సాయాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కొక్క మం డలానికి జీఏపీ కింద ఐదు మందిని ఎంపిక చేయడం జరిగిందని, రైతులు తమ పొలాల్లో ఏయే విత్తనాలు సాగు చేశారు.. దిగుబడి పెంచేందుకు ఏయే మందులు వాడారు.. ఎంత దిగుబడి వస్తుంది.. ఎప్పుడు కోతకు వస్తుంది అనే విషయాలను ఒక ప్రోగ్రస్ రిపోర్ట్ తయారు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంకా సబ్ డివిజన్ పరిధిలోని ఏ మండలంలోనైనా ఈకేవైసీ పెండింగ్ ఉంటే వాటిని వెంటనే పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో సబ్ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయాధికారులు ఇందిరావతి, లక్ష్మి, కృష్ణయ్య, సురేంద్రరెడ్డి, శ్రీహరి, తదితరులు ఉన్నారు.

పదవ తరగతి పరీక్షా పత్రాలు వచ్చేశాయ్

కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త : కోవూరు మం డలంలో 17వ తేదిన నిర్వహిం చనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు బుధవారం కోవూరు పోలీస్‌స్టేషన్‌కు గట్టి బందోబస్తు మధ్య చేరుకున్నాయి. ఈ సం దర్భంగా కోవూరు మండలానికి సంబంధించిన ఆరు పరీక్షా కేంద్రాల చీఫ్‌లు, సూపరింటెం డెంట్‌లు పరీక్షా పత్రాలను ట్రంక్ పెట్టెలో భద్రపరచి వాటికి ప్రత్యేకంగా సీల్ వేసేలా చర్యలు తీసుకున్నారు.

పురుగు మందులు వాడడంలో తప్పక సూచనలు పాటించాలి

కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త : జీఏపీ పొలంబడి యొక్క ప్రధాన ఉద్దేశం రైతులు పురుగుమందులు విచక్ష ణారహితంగా వాడకుండా సిఫార్సు మేరకే వాడుకోవాలని విత్తన ధృవీక రణ అధికారి సుజిత్‌కుమార్‌రెడ్డి తెలి పారు. కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో పొలంబడి క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగుమందులు విచక్షణారహితంగా వాడడం వలన పర్యావరణం విషతుల్యమై పంటల దిగు బడి తగ్గేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు విషపూరితమైన క్రిమి సం హారక మందులు వాడకుండా ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. పంట ఉత్పత్తులను విశ్లేషణ జరిపి రైతులకు విష తుల్యాలు పరిధిలోనే ఉంటే వారికి జీఏపీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని సహాయ వ్యవసాయ సం చాలకులు సుజాత తెలిపారు. మండల వ్యవసాయాధికారి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు చాద్విక, చైతన్య, రైతులు ఉన్నారు.

పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటు

కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త : కో

మోహిని అవతారంలో శ్రీప్రసన్నుడు

బిట్రగుంట మార్చి 12(ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం విష్ణుమూర్తి అవతారమైన మోహిని రూపం లో శ్రీప్రసన్న వెంకటేశ్వరుడు కొండబిట్రగుంట, పాత బిట్రగుంట పురవీదులలో భక్తులకు దర్శనభాగ్యం కల్గించారు. సూదురాప్రాంతాలనునుండి భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు ఆర్టిసి సర్వీసులు బుధవారం నుండి శుక్రవారం వరకు నడుపుతున్నారు. బ్రాహ్మణ సత్రంలో సామూహిక ఉపనయనాలు కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలాసందర్భంగా కొండబిట్రగుంట లోని కావలి బ్రాహ్మణ సంఘము అధ్యర్యంలో పేద బ్రాహ్మణ 30 మంది వటువలకు ఉచితంగా సామూహిక ఉపనయనాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండబిట్రగుంట లో నేడు కొండబిట్రగుంట వార్షిక బ్రహ్మోత్సవలలో భాగంగా నాలుగు వరోజు మొక్కుబడులు చెల్లింపు, తెప్పోత్సవం, గజవాహనాసేవ కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు భక్తులకు కాలక్షేపం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రాధాకృష్ణ తెలిపారు.

వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి వారి గరుడసేవ ఉత్సవం

బుచ్చి మార్చి 12 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పంచేడు గ్రామంలో రాత్రి శ్రీరుక్మిణ సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి గరుడసేవ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది.స్వామి వారు గరుడవాహనంపై భక్తులకు దర్శనమి చ్చారు. గజమాలలతో స్వామి వారిని అలంకిరించారు.ఈ కార్య క్రమానికి ఉభయకర్తలుగా శ్రీ సూరా సురేంద్రరెడ్డి హైదరా బాద్ వారు వ్యవహరించారు.ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు.

పక్క గృహాలకు అదనపు నిధులు మంజూరు

అల్లూరు,మార్చి 12 ప్రభాతవార్త: పక్క గృహాలు నిర్మించుకొంటున్న వారికి అసంపూర్తిగా ఆగిపోయిన నిర్మాణాలు కు ప్రధానమంత్రి ఆవాసనా యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం వారు ఆదనపునిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని అల్లూరు మండల్ హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఆగిపోయిన పక్కా గృహాలకు ఇప్పటి ప్రభుత్వంలో నిర్మించుకుంటున్న గృహాలకు ఎస్టీలకు అదనంగా 75000 ఎస్సీ బీసీలకు 50,000 వంతున అదనపు నిధులను మంజూరు చేయటం జరుగుతుందని కావున లబ్ధిదారులు క్యాస్ట్ సర్టిఫికెట్లు ఆఫీసులో అందజేసి 2025 జూన్ నెల ఆఖరి లోపల ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు మండలంలోని లబ్ధిదారులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తెలియజేసి గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని చేయాలని ఆదేశించారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి అగ్రనేతలు

కావలి, మార్చి12 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యదర్శి, కావలి మాజీ ఎఎంసి ఛైర్మన్, టిడిపి సీనియర్‌నేత మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి దంపతుల కుమార్తె హరిప్రియ వివాహవేడుకల్లో టిడిపి, బిజెపి, వైసిపి, కాంగ్రెస్, జనసేన, సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ నేతలు, కార్యకర్తలు, బాలకృష్ణ, ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అభిమానులతో జమ్మలపాలెంలోని కెవిఆర్ కళ్యాణమండపం బుధవారం కిక్కిరిసిపోయింది. ఈ వివాహవేడుకల్లో మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎంఎల్‌సి బీద రవిచంద్ర, ఆయన సతీమణి జ్యోతి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్‌నేత డాక్టర్ జడ్.శివప్రసాద్, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి, మాజీ నెల్లూరు మున్సిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనూరాధ దంపతులు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, టూరిజం డెవలప్‌మెంట్ ఛైర్మన్ నూకసాని బాలాజి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, పనబాక కృష్ణయ్య, టిడిపి రాష్ట్రకార్యదర్శి, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ జెడ్పీఛైర్మన్ చెంచలబాబు యాదవ్, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవిచౌదరి, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, వివిధ పార్టీల నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. 'దటీజ్ మలిశెట్టి" అన్న బావుటాను వివాహవేడుకల్లో ఎగురవేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుంచి బాలకృష్ణ, ఎన్‌టిఆర్ అభిమానులు తరలివచ్చి వివాహవేడుకల్లో పాల్గొన్నారు. కావలి పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులతో కళ్యాణమండపం కిక్కిరిసిపోయింది. వివిధ రంగాల్లోని ఉద్యోగస్తులు ఈ వేడుకలకు హాజరయ్యారు. శ్రీ విజయదుర్గ ఆస్థానపీఠం పీఠాధిపతి, వాస్తు, జ్యోతిష్యం సిద్ధాంతి పత్రి వీరబ్రహ్మయ్యస్వామి పాల్గొని అందరిని పేరుపేరునా పలకరిస్తూ ఆశీర్వదించారు.

కనీస అవసరమైన ఆధార్ కార్డుకు దూరంగా గిరిజనులు

ముత్తుకూరు, మార్చి 12, ప్రభాతవార్త : సర్వేపల్లి నియోజకవర్గంలోని పైనాపురం పంచాయతీలో రెండు గిరిజన కాలనీలున్నాయి. చిన్న సంఘం కాలనీలో 88 మందికి ఆధార్ కార్డులు, 60 కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు అని అసెంబ్లీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 మందికి అర్హత ఉన్నా పింఛన్ రావడం లేదు తోటపల్లి, గూడూరు మండలం మాచర్లవారిపాళెం సచివాలయం పరిధిలో మాచర్లవారిపాళెం, మల్లికార్జునపురం ఉన్నాయి. రెండు గ్రామాల్లో కలిసి 180 మందికి ఆధార్ కార్డులు లేవు ఆధార్ కార్డులు లేక అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పేదలు దూరమవుతున్నారు. కలెక్టర్‌తో పాటు ఐటీడీఏ అధికారులు, ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించామన్నారు. సచివాలయ ఉద్యోగులు ఐదేళ్లు కార్యాలయాలకు పరిమితమై ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు. పేదల కోసం ఒక్కో సచివాలయం పరిధిలో 11 మందికి ప్రభుత్వం ఉద్యోగాలిస్తే ప్రజల కనీస అవసరాలను పట్టించుకోరా అని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు లేని వారి వివరాలను సేకరించడంతో పాటు వారికి ఆధార్ నంబర్ జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సుమారు 40 వేల మందికి పైగా గిరిజనులున్నారు. ఆధార్ కార్డులు లేని వారిలో 90 శాతం మంది గిరిజనులే. ప్రతి పంచాయతీ పరిధిలో 100 శాతం మంది ఆధార్ కార్డులు పొందేలా లక్ష్యం పెట్టుకుని ముందుకెళుతున్నామన్నారు. అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కూడా పెద్దలు లాగేసుకుంటున్నారు. గత ఐదేళ్లలో గిరిజనులకు జరిగిన అన్యాయాలపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో వెల్లవించారు.

పంచాయితీ కార్యదర్శుల పనిభారాన్ని తగ్గించండి

ముత్తుకూరు, మార్చి 12, ప్రభాతవార్త : పంచాయితీ రాజ్ వ్యవస్థలో గ్రామ స్థాయిలో పరిపాలనలో పంచాయితీ కార్యదర్శి పాత్ర కీలకమైందని అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ సర్వేలతో పని భారం అధికమవుతుందని పని భారాన్ని తగ్గించాలని మండల పంచాయితీ కార్యదర్శులు బుధవారం ఎంపిడిఓ నాగమణికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు, పంచాయితీలో ప్రజలు ప్రాథమిక అవసరాలైన తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ రోడ్లు, మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామ స్థాయిలో జనన మరణ, వివాహాలు నమోదు పై ఆస్తి విలువ దృవీకరణ పత్రాలు, ఇతర పనులతో పాటు సమీకరించి వన్నులు విధింపు వసూళ్లతో పాటు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులను సమన్వయం పరుచుకుని గ్రామ స్థాయిలో నిరంతరం పాలన సంబంధించి క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించుకుంటూ ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారులకు వారిధిగా ఉండి గ్రామ స్థాయి పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఉద్యోగి పంచాయితీ కార్యదర్శులు అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వివిధ సర్వేల పేరుతో కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంజనీర్ అసిస్టెంట్ మహిళా పోలీసు వంటి అతి తక్కువ మంది సిబ్బందితో పని చేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే సర్వేలలో సచివాలయ సిబ్బంది పాత్ర కొద్ది మందికే ఉండడం మిగిలిన రెవెన్యూ అగ్రికల్చర్ మెడికల్ వెటర్నరీ సర్వే డిపార్ట్మెంట్ శాఖలు తమ మాతృశాఖకు సంబంధించి పని ఒత్తిడి ఉంది అనే సాకుతో ఏ విధమైన సర్వేలో పాల్గొనకపోవడంతో కొద్ది మంది సిబ్బందికే పని భారం పడుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు తమ బాధను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ సర్వేలతో తమ శాఖలకు సంబంధించి అందరూ పాల్గొనే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కేశవ ప్రసాద్, జగదీష్, వెంకటేశ్వర్లు, లెనిన్, పెంచలప్రసాద్, సుబ్బారావు, విజయ కుమార్, శేషగిరి, తులసి, భారతి తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్ రాష్ట్రస్థాయి పోటీలు

నెల్లూరు,మార్చి12ప్రభాతవార్త-విద్య:కాడెట్, సబ్ జూనియర్, జూనియర్ స్కూల్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రాస్థాయి పోటీలను బుధవారం నగరంలోని స్థానిక టౌన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మధీనావాచ్ అధినేత, అంతర్జాతీయ మానవహక్కుల రక్షణకమిషన్ చీఫ్ జనరల్ సెక్రటరీ ఎస్‌కె.ఇంతియాజ్‌ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నగరంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ఈ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమని, ఓడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలని సూచించారు. అనంతరం వివిధ కేటగిరీల్లో పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌చే రెవిన్యూ సొసైటీ కార్యాలయం ప్రారంభం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 12, ప్రభాతవార్త : కలెక్టరేట్ ఆవరణలోని గోల్డెన్ జూబ్లీ హాల్‌లో నెల్లూరు జిల్లా రెవెన్యూ, స్టాటిస్టికల్, సర్వే ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌ను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ప్రారంభించారు. బుధవారం ఉదయం గోల్డెన్‌జూబ్లీ హాలు భవనం పైఅంతస్తులో ఆధునీకరించిన గదిలో సొసైటీ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. తొలుత జిల్లా కలెక్టర్‌కు రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, సొసైటీ అధ్యక్షులు చొప్పా రవీంద్రబాబు, గౌరవ సలహాదారు దూబగుంట మధుసూదనశర్మ, కార్యదర్శి శేషయ్య, కోశాధికారి ఆర్. శ్రీనివాసులు, డెరెక్టర్లు వై నాగశేఖర్, శ్యామ్‌కుమార్, సూర్యనారాయణ, జయజయరావు, సతీష్ కుమార్, ఈశ్వరమ్మ, రిటెర్డ్ రెవెన్యూ, స్టాటిస్టిక్స్ సర్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

బాల కార్మికులకు విముక్తి

నెల్లూరు క్రైమ్ మార్చి 12, ప్రభాతవార్త: మైనర్ బాలురను పనుల్లో చేర్పించేందుకు తీసుకువెళుతున్న ఇద్దరు ఏజెంట్లను నెల్లూరు ప్రభుత్వ రైల్వే పోలీసులు బుధవారం గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. టాటా నగర్ నుండి ఎర్నాకు లం వెళుతున్న రైలులో మైనర్ పిల్లలను కొందరు ఏజెంట్‌లు పనులు నిమిత్తం తీసుకోని పోతున్నట్టు సమాచారంతో రైల్వే పోలీసులు, యాంటీ ట్రాఫికింగ్ సిబ్బంది తనిఖీ నిర్వహించి 5 మంది పిల్లలను వారిని తరలించే ఇద్దరు ఏజెంట్లను గుర్తించి స్టేషనకు తీసుకోనివచ్చి పిల్లలను చైల్డ్ కేర్ హోమ్‌కి తరలించారు. ఏజెంట్ లను అరెస్ట్ చేశారు. ఈ తనిఖీలలో నెల్లూరు రైల్వే సీఐ భుజంగరావు, ఎస్ఐ జి. మాలకొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహా.. ఏమి ఈ కలయిక ఈ నవ్వుల్.. పువ్వుల్.. చివరిదాకా ఉండేనా..!

అందరిని ఆకర్షించిన నేతల కలయిక సన్నివేశం

కావలి, మార్చి12 ప్రభాతవార్త : రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరన్న నానుడికి కావలిలో ఓ వివాహవేడుకల్లో ఒకే పార్టీలోని భిన్నాభిప్రాయనేతలు కలిసి పక్కపక్కనే కూర్చొని "నవ్వులు పువ్వులతో", కలబోసి నవ్వుకోవడం అందరిని ఆకట్టుకుంది. ఈ సన్నివేశం చర్చకు తావిచ్చింది. కావలి నియోజకవర్గ టిడిపి పార్టీలో పచ్చగడ్డివేస్తే భగ్గుమనేస్థాయిలో ఉన్న ఇద్దరు నేతలు పక్కపక్కనే కూర్చొని ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో నవ్వుకున్న సన్నివేశం కళ్యాణమండపంలో కళకళలాడింది. టిడిపి కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిల మధ్య ఇటీవల కొంతకాలంపాటు పచ్చగడ్డివేస్తే భగ్గుమనేస్థాయికి చేరిందన్న ప్రచారం జోరుగా సాగుతున్న తరుణంలో, ఈ ఇద్దరునేతలు నవ్వులతో ఛలోక్తులు విసురుకోవడం అందరి కంటపడింది. ఒకరిపై ఒకరు పైనబడి నవ్వుకోవడం ఒక ప్రత్యేకతగా నిలిచింది. ఈ సన్నివేశం చూసిన టిడిపి నేతలు ఇలాగ ఉంటే ఇక పార్టీ భవిష్యత్తు ఎక్కడికో వెళుతుంది అన్న ప్రచారం అక్కడ జోరుగా సాగింది. అయితే, ఈ నేతల నవ్వుల పువ్వులు చివరిదాకా కొనసాగుతాయా, ఇది తాత్కాలిక నవ్వులేనా... అన్నది వేచిచూడాల్సిందే.

అసంపూర్తి గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం

కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త : జిల్లాలో 2019-24 మధ్య కాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహాలు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను సకాలంలో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం ప్రకటించిందని గృహ నిర్మాణ శాఖ ఈఈమోహన్, అన్నారు. కోవూరు మండలం చెర్లో గాంధీ సంఘం ప్రాంతంలో లేఅవుట్‌లో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 నాటికి అందరికీ ఇళ్లు ఏర్పరచాలనే ప్రధాన ధ్యేయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. పీఎంఏవై 1.0లో ఇళ్లు మంజూరై ఇంకా వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న గృహాలకు అదనంగా ఆర్థిక సహాయం అందించి ఆ ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందజేసే ఇంటింటికీ 1.80 లక్షలు మాత్రమే కాక అదనంగా ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు 75 వేలు అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని లబ్దిదారులు ఇళ్లు పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 75,344 మంది లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. కోవూరు నియోజకవర్గంకు సంబంధించి 8696 మందికి ఈ అదనపు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. లబ్దిదారులు అందరూ జూన్ నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ అదనపు ఆర్థిక సహాయం ద్వారా లబ్దిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్నారు. , ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, ఏఈ మాధవయ్య పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో డి. మధు, టెక్నికల్ అసిస్టెంట్ సాధిక్, డ్వామా ఫీల్డ్ అసిస్టెంటువర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

ప్రభుత్వ ప్లీడర్ గా బాధ్యతలు చేపట్టిన సుందరయ్యకు ఘనంగా సన్మానం

నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త : నెల్లూరులోని లాయర్ సుందరయ్య జిల్లా లాయర్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్న ప్రముఖ న్యాయవాది సుందరయ్య కు గవర్నమెంట్ ప్లీడర్ (పి పి) బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నెల్లూరు విజయ కేర్ హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది సుందరయ్య ఆఫీసు నందు పుష్పగుచ్చాలతో మరియు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లాయర్ సుందరయ్య మాట్లాడుతూ నేను గవర్నమెంట్ ప్లీడర్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నా మీద మరింత బాధ్యత పెరిగిందని నాకిచ్చిన ఈ బాధ్యతను ప్రజలకు మంచి న్యాయం అందించి అటు ప్రభుత్వానికి మరియు ప్రజలకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, పి.ఉదయ్ భాస్కర్, పి.ఉదయభాను, నరేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ను విజయవంతం చేయండి అదనపు కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 12 ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ను నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విజయవంతం చేయాలని అదనపు కమిషనర్ వై.ఓ నందన్ సూచిం చారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు సిబ్బందితో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్నమైన ఆలోచనలతో ఫ్లోర్ పాయింట్ల వద్ద చెత్త వేయడాన్ని విజయవంతంగా అరికట్టిన పారిశుద్ధ్య మేస్త్రీలను అభినందిం చారు. నగరవ్యాప్తంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి ఆయా ప్రాంతాలలో శుభ్రం చేసి రంగవల్లులు పూల కుండీలు ఉంచి తిరిగి అక్కడ చెత్త వేయకుండా పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో పొందుపరిచిన 10 ప్రశ్నలను ప్రజలకు వివరించి నగరంలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ గురించి వారి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడే కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 12 ప్రభాతవార్త: నెల్లూరు కార్పొరేషన్ 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పన ప్రక్రియను కమిషనర్ సూర్యతేజ నేతృత్వంలో పూర్తి చేశారు. ఈ మేరకు కమిషనర్ కార్యాల యంలో బుధవారం అన్ని విభాగాల అధికారు లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకొని నగరపాలక సంస్థలోని అన్ని విభాగాలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ బడ్జెట్ రూపొందించామని తెలిపారు.

రూరల్ నియోజకవర్గలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

నెల్లూరు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని మన ప్రియతమ నాయకులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించి 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం నందు ఘనంగా పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పార్టీ బలోపేతమునకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మద్దులూరు సుభాష్ యాదవ్

నెల్లూరు సిటి, మార్చి 12, ప్రభాతవార్త : బుధవారం నాడు ఢిల్లీలో జరిగిన జాతీయ ఓబీసీ మేధావులు సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు అర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ బీసీ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడుగా మద్దులూరు సుభాష్ యాదవ్‌ని నియమించారు. 15 సంవత్సరాలుగా బీసీ సమస్యల పట్ల పోరాడుతున్న సుభాష్ యాదవ్‌కి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పట్ల బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ తన పైన నమ్మకంతో పదవి ఇచ్చిన అర్ కృష్ణయ్య కు, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎన్ మారేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల రాజ్యాధికారం కోసం పోరాడతానని,చట్టసభల్లో బీసీ లకు 50 రిజర్వేషన్లు కలిపించాలి, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గిట్టుబాటు ధర లేదని గగ్గోలు పెడుతున్న రైతులు